ఎమ్మెల్యే సుమన్ ప్రొఫైల్..

పూర్తిపేరు : బాల్క సుమన్
తల్లిదండ్రులు : ముత్తమ్మ-సురేశ్
స్వస్థలం : జిగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం రేగుంట గ్రామం
పుట్టినతేదీ : 18-10-1983
విద్య : ఎంఏ ఇంగ్లిష్, లిటరేచర్, పీహెచ్‌డీ
హోదా : చన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే
సతీమణి : రాణి అలేఖ
కుమారులు : సుహాన్, సుషన్
అడ్రస్ :ఇంటి నం 3-60/ఎస్, మారుతినగర్, క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ, మంచిర్యాల జిల్లా
ఫోన్ నెంబర్ : 9493866666

రాజకీయ ప్రస్థానం..

2001లో టీఆర్ఎస్ పార్టీలో చేరిక.
2007లో టీఆర్ఎస్వీ ఓయూ అధ్యక్షుడిగా నియమాకం.
2010లో టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమాకం.
2014లో పెద్దపల్లి ఎంపీగా గెలుపు
2018లో చెన్నూర్ ఎమ్మెల్యేగా గెలుపు
అనంతరం ప్రభుత్వ విప్‌గా పదవి బాధ్యతలు
2022న మంచిర్యాల బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా నియామకం
2023లో మంచిర్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ

ఎమ్మెల్యే చిన్నయ్య ..

పేరు : దుర్గం చిన్నయ్య
తల్లిదండ్రులు : మల్లక్క-రాజం
పుట్టిన రోజు : 31-05-1972
స్వస్థలం : జెండావెంకటాపూర్, నెన్నెల
భార్య : జయతారా
కూతుళ్లు : విహారిక, నిహారిక
విద్యార్హత : ఇంటర్, ఐటీఐ

రాజకీయ ప్రస్థానం..

టీడీపీ : 1995-జడ్పీటీసీ
టీడీపీ : 2001-ఎంపీపీ
2009లో టీఆర్ఎస్ పార్టీలో చేరిక
2011 టీఆర్ఎస్ తూర్పు జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు
2014లో టీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్‌పై సీపీఐ అభ్యర్థి గుండా మల్లేశ్‌పై 53 వేల ఓట్ల మెజార్టీతో విజయం
2018లో బీఎస్పీ అభ్యర్థి గడ్డం వినోద్‌పై 12 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు

ఎమ్మెల్యే దివాకర్‌రావు..

పూర్తిపేరు : నడిపెల్లి దివాకర్‌రావు
తల్లిదండ్రులు : లక్ష్మణ రావు, రమాదేవి
స్వస్థలం : పాతమంచిర్యాల
పుట్టినతేదీ : 15 ఆగస్టు 1952
విద్య : బీఏ (పొలిటికల్ సైన్స్)
వృత్తి : రాజకీయవేత్త
హోదా : మంచిర్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే
సతీమణి : రాజకుమారి
కుమారులు : రంజిత్, విజిత్‌కుమార్

రాజకీయ ప్రస్థానం..

1981 - మున్సిపల్ కౌన్సిలర్, మంచిర్యాల మున్సిపాలిటీ
1987 - సింగిల్ విండో చైర్మన్, మంచిర్యాల
1982-1992 - మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి
1992 - 1999 - మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు
1999 - 2009 - రెండు పర్యాయాలు లక్షెటిపేట ఎమ్మెల్యే
2014 నుంచి ప్రస్తుతం - రెండు పర్యాయాలు మంచిర్యాల ఎమ్మెల్యే
2015- 2018 - తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ చైర్మన్

ఎమ్మెల్యే కోనప్ప ..

అభ్యర్థి పేరు : కోనేరు కోనప్ప
తల్లిదండ్రులు : కృష్ణవేణి-సూర్యనారాయణ
భార్య : రమాదేవి
పిల్లలు ఇద్దరు : కుమారుడు వంశీ, కూతురు
పుట్టిన తేదీ : 07-10-1955
వయస్సు : 68 సంవత్సరాలు
విద్యార్హత : ఇంటర్మీడియట్
స్వస్థలం : కాగజ్‌నగర్ పట్టణంలోని గుంటూరు కాలనీ సర్‌సిల్క్ కార్మికుడిగా పనిచేశారు

రాజకీయ ప్రస్థానం..

2004 - 2009 సిర్పూర్-టీ ఎమ్మెల్యేగా
2009- ఎమ్మెల్యేగా ఓటమి
2010 ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిపై కావేటి సమ్మయ్య చేతిలో ఓటమి
2014లో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ అభ్యర్థి కావేటి సమ్మయ్యపై గెలుపు
2018లో కాంగ్రెస్ అభ్యర్థిపై పాల్వాయి హరీష్ బాబుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే గెలుపు
2023లో సిర్పూర్-టీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ

కోవ లక్ష్మి ప్రొఫైల్..

పూర్తి పేరు : కోవ లక్ష్మి
పుట్టిన తేదీ : 6-2-1969
భర్త : సోనేరావ్ ఉపాధ్యాయుడు
పిల్లలు : ముగ్గురు
తండ్రి : కోట్నాక్ భీంరావ్
తల్లి : భీం బాయి

రాజకీయ ప్రస్థానం..

1995లో పంగిడిమాదారాం ఎంపీటీసీ
2001లో పంగిడిమాదారాం నుంచి రెండోసారి ఎంపీటీసీ
2002లో తిర్యాణి మండల ఎంపీపీగా
2006లో ఆసిఫాబాద్ సర్పంచ్‌గా
2010 లో టీఆర్ఎస్‌లో చేరిక
2013లో ఆసిఫాబాద్ సర్పంచ్‌గా
2014 సాధారణ ఎన్నికల్లో ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపు
2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో (173 ఓట్లతో) ఓటమి
2019 లో జడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నిక
2023లో ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ..

ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి

పేరు : భూక్యా జాన్సన్ నాయక్
తల్లిదండ్రులు : కేస్లీబాయి శామ్యూల్ నాయక్
పుట్టిన తేది : 06-06-1976
విద్యార్హత : హైదరాబాద్‌లోని నిజాం కళాశాల నుంచి జెనెటిక్స్ విభాగంలో బీఎస్సీ డిగ్రీ పూర్తి చేశారు. ఓయూ నుంచి కంప్యూటర్ అప్లికేషన్స్‌లో పీజీ డిప్లొమా
కుటుంబం : భార్య పేరు: భూక్యా జయలక్ష్మిబాయి (ఏఈఈ టీటీడీ)
జన్మించిన స్థలం : తిమ్మాపూర్ తండా, మండలం ఇబ్రహీంపట్నం, జిల్లా జగిత్యాల
అడ్రస్ : ఖానాపూర్‌లోనే ఇటీవల నివాస గృహాన్ని తీసుకొని ఉంటున్నారు.

ఉద్యోగ నిర్వహణ

ఆస్ట్రేలియా దేశంలో పెండ్రాగాన్ మేనేజ్‌మెంట్ కంపెనీలో రెండేళ్లు పని చేశారు. తర్వాత అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో సాఫ్ట్‌వేర్ ఐటీ కన్సల్టెన్సీ సంస్థను నెలకొల్పారు. తెలంగాణలోని గిరిజన తండాల నుంచి అనేక మంది గిరిజన విద్యార్థులకు విదేశీ విద్యపై అవగాహన కల్పించడమే కాకుండా, విదేశాల్లో స్థిరపడేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణనిచ్చారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అంబేద్కర్ ఓవర్సీస్ పథకం గురించి గిరిజన విద్యార్థులకు అవగాహన కల్పించారు.

తెలంగాణ ఉద్యమం నుంచి పార్టీ కోసం చేసిన కార్యక్రమాలు:

తెలంగాణ ఉద్యమం సమయంలో అమెరికాలో నిర్వహించిన అనేక నిరసన కార్యక్రమాలు, ర్యాలీలో పాల్గొని ఈ ప్రాంత సమస్య, రాష్ట్ర ఏర్పాటు ప్రాముఖ్యతను వినిపించాడు. ఉద్యమ సమయంలో ఓయూ, కేయూ సెమినార్‌ల్లో ప్రసంగించాడు. రాష్ట్రంలో జరిగిన సమ్మె, ఆందోళనలు, ర్యాలీల్లోనూ పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు లాభాల వాటా చెల్లించాలి

- నోటిఫికేషన్‌కు ముందే ప్రకటించిన బోనస్ ఆపద్దు
- సింగరేణికి ఎన్నికలకు సంబంధం లేదు
- కార్మిక సంఘాల నాయకులు

శ్రీరాంపూర్, అక్టోబర్ 15 : సింగరేణి కార్మికులకు ఈ నెల 16న చెల్లించాల్సిన సంస్థ లాభాల్లో వాటా 32 శాతం యాజమాన్యం వెంటనే చెల్లించాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు కే సురేందర్‌రెడ్డి, ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు శంకర్‌రావు వేర్వేరుగా ప్రకటనల్లో డిమాండ్ చేశారు. ఎన్నికలతో సింగరేణి పరిశ్రమకు సంబంధం లేదని, పారిశ్రామిరంగానికి చెందిన సింగరేణి కార్మికులకు యాజమాన్యం ఈ నెల 4న సంస్థ లాభాలు 16 చెల్లిస్తామని ప్రకటించిందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 9న విడుదల చేసిందని, అయితే నోటిఫికేషన్‌కు ముందే జరిగిన నిర్ణయాన్ని ఎన్నికల కమిషన్ నిలిపివేస్తూ బోనస్ చెల్లించకుండా చేయడాన్ని తీవ్రంగ్రా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. సింగరేణి యాజమాన్యం వెంటనే ఈ నెల 16 కార్మికుల ఖాతాల్లో సంస్థ లాభాల వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు ప్రకటించిన బోనస్ చెల్లించారని గుర్తు చేశారు.

కోల్‌బెల్ట్‌లో శరన్నవరాత్రులు షురూ..

- కొలువుదీరిన దుర్గామాతా
- భక్తుల ప్రత్యేక పూజలు

రామకృష్ణాపూర్, అక్టోబర్ 15: కోల్‌బెల్ట్ ప్రాంతం క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పరిధిలో దుర్గాదేవీశర్నవరాత్రులు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆయా మండపాల కమిటీల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పట్టణంలోని ఆర్కేపీ సీహెచ్‌పీలో సింగరేణి ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలు నిర్వహిస్తారు.ఆర్కేపీ సీహెచ్‌పీ, ఆర్కేపీ ఓసీపీలోని కనక దుర్గా ఆలయం, శ్రీకోదండ రామాలయంలో, ఫోర్ వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్, తదితర చోట్ల, అఖిల పక్ష కమిటీ ఆధ్వర్యంలో సూపర్ బజార్ సెంటర్‌లో దుర్గామాతా విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆర్కేపీ సీహెచ్‌పీలో సీహెచ్‌పీ డీజీఎం బాలాజీ భగవతీ ఝా హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌పీ డీవైఎస్ఈ చంద్రమౌళి, కార్మిక సంఘాల నాయకులు శంకర్‌రావు, హరిరామకృష్ణ, ఫిట్టర్ (పూజారి) రామకృష్ణమూర్తి, కల్లెపల్లి శ్రీనివాస్, శనిగారం రాములు రమణారావు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

సీహెచ్‌పీ వద్ద పూజలు చేస్తున్న డీజీఎం బాలాజీ భగతీ ఝా

శ్రమ శక్తి అవార్డు గ్రహీతకు సన్మానం

కాసిపేట, అక్టోబర్ 15 : మండలంలోని కాసిపేట గనికి చెందిన శ్రమ శక్తి అవార్డు గ్రహీత సింగరేణి ఉద్యోగి, మున్నూరు కాపు సంఘం నాయకుడు వొడ్నాల రాజన్నను హైదరాబాద్‌లో ఆదివారం సన్మానించి మెమోంటో అందించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ మున్నూరు కాపు ప్రభుత్వోద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి సమావేశంలో 2022-2023 మధ్య జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు తీసుకున్న మున్నూరు కాపులకు సన్మానించారు. ఇందులో భాగంగా రాజన్న పటేల్‌ను సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు ప్రభుత్వోద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిట్యాల కిషన్, నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

రెబ్బెన, అక్టోబర్ 15 : సింగరేణి ఉద్యోగులు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సీనియర్ పర్సనల్ ఆఫీసర్, డబ్ల్యూపీఎస్‌అండ్‌జీఏ గౌరవ కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. బెల్లంపల్లి ఏరియా లోని గోలేటి సీఈఆర్ క్లబ్‌లో ఆదివారం వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 90వ వార్షిక క్రీడల్లో భాగంగా చెస్, క్యారం, కల్చరర్ డిపార్టుమెంట్ పోటీలు నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం పోటీలు ప్రారంభించి మాట్లాడారు. ఇక్కడ గెలుపొందిన క్రీడాకారులు నియర్ బై ఏరియా క్రీడల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ మురహరిరావు, జనరల్ కెప్టెన్ చంద్రకుమార్ క్రీడాకారులు పాల్గొన్నారు.

గోలేటి సీఈఆర్ క్లబ్ లో క్యారం ఆడుతున్న క్రీడాకారులు